క్లుప్తంగా

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ


ఎస్ఐ వెంకటేశ్వర్లు

బుక్కరాయసముద్రం: స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐగా వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన యాడికి నుంచి బదిలీపై ఇక్కడికొచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

ఆర్టీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోండి

తాడిపత్రి టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్యకు ఆర్థిక సాయం అందించేందుకు ఆర్టీటీ నిర్వహించనున్న ఆర్టీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఏటీయల్ రామాంజనేయులు ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి స్టేట్ సిలబస్‌లో 400/ 500 మార్కులు , సీబీఎస్ఈలో 420/500 మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు పరీక్షకు అర్హులన్నారు. ఆర్టీటీ కార్యాలయం పరిధిలోని తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు మండలాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్తు'


గుత్తి: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని 22వ వార్డులో సోమవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జోరుగా సాగింది. కౌన్సిలర్ సులోచన, సచివాలయ పట్టణ కన్వీనర్ రంగస్వామి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అర్హులై ఉండి పథకాలు అందకుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇంటి యజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు.

యాడికి : మండలంలోని తిరునాంపల్లి గ్రామంలో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ఇంటి యజమాని అనుమతి తో స్టిక్కర్లను అతికించారు. నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, అశ్వర్థరెడ్డి, శివారెడ్డి , కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం


ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

గుత్తి: గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వారం రోజులుగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారం గుత్తి–అనంతపురంలో ముగిసింది. ఈ సందర్భంగా ఇంకుడు గుంతలు, మహిళా సాధికారత, పరిశుభ్రత, ప్లాస్టిక్ బ్యాగుల నిషేధం, బుట్టలతో బ్యాగుల తయారీ, మొక్కలు నాటి ఎలా పరిరక్షించాలి, వడదెబ్బ వంటి అంశాలపై ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉత్తమ సేవలు అందించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. గేట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు రితీష్, రాజేష్, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, సీఎండి రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

29న నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సు

తాడిపత్రి టౌన్: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈనెల 29న గుంటూరు అంబేడ్కర్ భవనంలో తలపెట్టిన నవాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇగూడూరు రాజా కోరారు. స్థానిక ఎన్జీవో హోంలో సోమవారం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


మంచినీరు అందిస్తున్న తహసీల్దార్ మహబూబ్‌బాషా

గుత్తి రూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం తహసీల్దార్ మహబూబ్‌బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత కారణంగా తాగునీటి కోసం ప్రజలు అవస్థలు పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. జూనియర్ అసిస్టెంట్ శంకర్, ఆర్ఐ సందీప్, వీఆర్‌ఓలు రంగయ్య, శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత సురేష్ పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

• ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


సంక్షేమ లబ్ధిని తెలిపే బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

గుంతకల్లు రూరల్: నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పాతకొత్తచెరువు గ్రామంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామంలో గడప గడపకూ వెళ్లిన ఎమ్మెల్యే ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూనే, ఆ పథకాల వల్ల ప్రతి ఇంటికి కలిగిన లబ్ధిని వారికి తెలియజేశారు. ఏదైనా కారణం చేత పథకాలు అందని వారు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే తగిన చర్యలు చేపడతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. అక్కడక్కడ మిగిలిన సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కులమతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ, మండల కేంద్రాల చుట్టూ తిరిగి గ్రామీణ ప్రాంతాల ప్రజలు విసిగిపోతున్న తరుణంలో గ్రామాల్లోనే సచివాలయ, వలంటీర్ వ్యవస్థతో ఇంటివద్దకే సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత జగనన్నదన్నారు. రైతు శ్రేయస్సు కోసం రైతు భరోసా కేంద్రాలు, ప్రజారోగ్య పరిరక్షణ కోసం వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజల పట్ల తనకు ఉన్న బాధ్యతను చాటుకున్నారన్నారు. మనబడి నాడు–నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారన్నారు. ఎంపీడీఓ జాషువా, ఎంపీపీ బీవీ మాధవి, వైస్ ఎంపీపీ చింబిలి ప్రభావతి, జెడ్పీటీసీ కదిరప్ప, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, కో ఆప్షన్ సభ్యుడు సిపాయి బాషా, సర్పంచ్ మల్లికార్జున, ఎంపీటీసీ వెంకటరెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా కార్యదర్శి సోమిరెడ్డి, మండల కన్వీనర్ మోహన్, సచివాలయ మండల కన్వీనర్ గోవిందు నాయక్, సింగిల్ విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, మత్స్య సంఘం ప్రెసిడెంట్ సహదేవ, సచివాలయ కన్వీనర్లు కుమారస్వామి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు, రాము, వినోద్, శ్రీనివాసులు, బొజ్జిరెడ్డి, భీమలింగ, రామలింగ, చాపల వెంకటేష్, సుధాకర్, మాజీ ఎంపీటీసీ జయరామిరెడ్డి, కొంగనపల్లి ఎంపీటీసీ హరి తదితరులు పాల్గొన్నారు.

నెట్టికంటుడి సన్నిధిలో మండపేట ఎమ్మెల్యే


ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్న అర్చకులు

గుంతకల్లు రూరల్: తూర్పు గోదావరి జిల్లా, మండపేట ఎమ్మెల్యే వీ.జోగేశ్వరరావు సోమవారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యుల పేరున ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి తీర్థ ప్రసాదాలు, పట్టు వస్త్రాలు అందజేశారు.

అభయ విద్యానిధి సొసైటీ సేవలు అభినందనీయం


బీడీఎస్ విద్యార్థినికి చెక్కును అందిస్తున్న డాక్టర్ లక్ష్మీబాలయ్య, సొసైటీ సభ్యులు

గుంతకల్లుటౌన్: లక్ష్మీకటాక్షం లేని సరస్వతి పుత్రికలకు చేయూతనందిస్తూ అండగా నిలుస్తున్న అభయ విద్యానిధి సొసైటీ సేవలు ప్రశంసనీయమని డాక్టర్ లక్ష్మీబాలయ్య తెలిపారు. సోమవారం అభయ విద్యానిధి సొసైటీ పదో వార్షికోత్సవం రోటరీక్లబ్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బెంగళూరులో సెకండియర్ మెడిసిన్ చదువుతున్న కె.అమృత అనే విద్యార్థినికి రూ.97 వేలు ఆర్థికసాయం అందజేసింది. బీడీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న కె.హారీఫా(రాప్తాడు) అనే పేద విద్యార్థినికి పట్టణానికి చెందిన డాక్టర్ లక్ష్మీబాలయ్య రూ.1.56 వేలు చెక్కును అందజేశారు. నాలుగేళ్ల బీడీఎస్ కోర్సు ఫీజును తానే చెల్లిస్తానని ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీబాలయ్యను అభయ విద్యానిధి సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గేట్స్ కళాశాల అధినేత్రి పద్మావతమ్మ, యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీలక్ష్మి, అభయ విద్యానిధి సొసైటీ చైర్‌పర్సన్ ఎస్.వసుంధర, అధ్యక్షురాలు మాధవీలత, కార్యదర్శి వరలక్ష్మి, కోశాధికారి అనురాధ, సలహాదారు డాక్టర్ హిమబిందు, సభ్యులు సత్రసాల జగదీష్‌గుప్త, అరవింద్‌గుప్త, డీవీ.సుబ్రమణ్యం, హరిహనాథ్, వీఎల్.గుప్త, పవన్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల ఆందోళన

బుక్కరాయసముద్రం: బొమ్మలాటపల్లి గ్రామంలో డ్వాక్రా సభ్యులు చెల్లించిన డబ్బు సంఘాల అకౌంట్లలో జమ కాలేదని సంఘాల లీడర్లు, సభ్యులు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘాల లీడర్లు మాట్లాడుతూ గ్రామంలో మహిళా సంఘాల్లో రూ.10 లక్షల వరకు సభ్యులు చెల్లించిన డబ్బు సంఘాల అకౌంట్లలో జమ కాలేదని వాపోయారు. గ్రామంలోని మినీ బ్యాంక్‌లో డబ్బు చెల్లించామన్నారు. సభ్యుల బుక్కులు ఇది వరకు పని చేసిన అనిమేటర్ మహానందరెడ్డి వద్ద ఉన్నాయని, వాటిని ఇవ్వమని అడిగితే ఇవ్వలేదన్నారు. తమ సంఘాల్లో సభ్యులు కట్టిన డబ్బు విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సంఘాల లీడర్లు అంజినమ్మ, ఆదిలక్ష్మి, రమణమ్మ, కుళ్లాయమ్మ, సరస్వతి, ఈశ్వరమ్మ, నాగేశ్వరమ్మ, క్రిష్ణవేణి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరు ఆత్మహత్యాయత్నం

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లలో కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం ఇద్దరు ఆత్మహత్యకు యత్నించారు. వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని బండగేరికి చెందిన హేమంత్ కుమార్ విషద్రావకం తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి స్థానిక ప్రభుత్వాసపత్రికి తరలించారు. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన సుధామణి అనే మహిళ విషద్రావకం తాగింది. గమనించిన కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచనల మేరకు ఇద్దరినీ 108లో అనంతపురం తీసుకెళ్లారు. వీటిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఇంటి పట్టాలు ఇవ్వాలని రిలే దీక్షలు

గార్లదిన్నె: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటి పట్టాలు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు చేశారు.ఈసందర్భంగా కేవీపీఎస్ నాయకులు మాట్లాడుతూ ముకుందాపురం ఎస్సీకాలనీలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇచ్చే వరకు దీక్షలు చేస్తామన్నారు. సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, మండల అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి వెంకటరాముడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, సీపీఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

దాతృత్వానికి ప్రతిరూపం..హంపయ్య కుటుంబం


హంపయ్య కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: పట్టణ నడిబొడ్డునున్న ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి రూ.కోట్ల విలువ చేసే 5.6 ఎకరాల స్థలాన్ని కేటాయించి ఆస్పత్రిని నిర్మించడంతో పాటు ప్రభుత్వ బడులు, పేదలకు స్థలాలు అందజేసిన హంపయ్య కుటుంబం దాతృత్వానికి ప్రతిరూపమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. రాయ్‌సాహెబ్ మిడతల హంపయ్య ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి స్థలాన్ని కేటాయించి, ఆస్పత్రిని నిర్మించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. హంపయ్య బాబు కుటుంబ సభ్యులు ఆస్పత్రిలోని ల్యాబ్‌కు రూ.3 లక్షల విలువ చేసే బ్లడ్ సెల్ కౌంటర్ మిషన్, యూపీఎస్, బ్లడ్ మిక్సర్ మిషన్‌లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు అందజేశారు. మొదట ఎమ్మెల్యే రక్తపరీక్షలు చేయించుకుని సెల్‌కౌంటర్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయ్‌సాహెబ్ మిడతల హంపయ్య కుటుంబానికి గుంతకల్లు ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారన్నారు. హంపయ్య కుటుంబసభ్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో హంపయ్య మనవళ్లు డాక్టర్ హంపయ్య, కుమారస్వామి, హరిబాబు, రవికుమార్, శంకర్, సీమంతిని, దుర్గాపాపామణి, శ్రీశైల భ్రమరాంభలతో పాటు మార్కెట్‌యార్డు చైర్మన్ ఎస్వీఆర్.మోహన్, ఆస్పత్రి ఏఓ డాక్టర్ మల్లికార్జున రెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు ఉమా, వైఎస్సార్‌సీపీ నేతలు యుగంధర్‌రెడ్డి, భీమలింగప్ప, దేవేంద్రప్ప, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో ఓటీ సేవలు ప్రారంభం

గుంతకల్లుటౌన్: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మరమ్మతుల కారణంగా కొన్ని నెలల పాటు మూతపడిన ఆపరేషన్ థియేటర్ ఎట్టకేలకు పునఃప్రారంభమైంది. సోమవారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అధునాతనంగా తీర్చిదిద్దిన ఆపరేషన్ థియేటర్‌ను పూజలు చేసి ప్రారంభించారు. సిజేరియన్లు, ఇతర శస్త్ర చికిత్సలన్నింటినీ యథావిధిగా కొనసాగిస్తూ ప్రజలను ప్రైవేట్ ఆస్పత్రులకు రెఫర్ చేయకుండా మెరుగైన వైద్యసేవలందించాలని ఎమ్మెల్యే వైద్యాధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్, ఏఓ డాక్టర్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

బుక్కరాయసముద్రం: విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలని చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ కృష్ణమాచారి పేర్కొన్నారు. రోటరీపురంలోని ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల ఎస్ఎస్ఎస్ యూనిట్–1 విద్యార్థులు సోమవారం సిద్దరాంపురంలో ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఆర్ఐటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రొఫెసర్లు వీర ప్రకాష్, డాక్టర్ హేమంత్‌కుమార్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కళావతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిన్న పుల్లయ్య, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

యల్లనూరు: కోమటికుంట్ల 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 7.30 నుంచి 9.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ పద్మనాభరెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపండి

బుక్కరాయసముద్రం: వడియంపేటలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ వైస్ ఎంపీపీ రామగోపాల్, సర్పంచ్ పరిసే నాగార్జున సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటిచెర్ల నుంచి బోయ కొట్టాల వరకు పొలాల మధ్య రస్తా ఉందన్నారు. ఈ రస్తా గుండా వడియంపేటలో ఉన్న డ్రైనేజీ నీరు పాదరాళ్ల వంకలోకి వెళ్లేదన్నారు. అయితే కొంత మంది ఈ రస్తాను ఆక్రమించు కోవడంతో డ్రైనేజీ నీరు వెళ్లేందుకు వీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వీటిపై రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా రెవెన్యూ అధికారులు కొలతలు వేసి రాళ్లు నాటగా దీంతో కొంతమంది దౌర్జన్యంగా రాళ్లు పీకేశారన్నారు.

జగనన్నే మళ్లీ రావాలంటున్నారు

• గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి



మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు టౌన్: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారంటూ గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తెలిపారు. గుంతకల్లులోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'జగనన్నే మా భవిష్యత్తు' మెగా పీపుల్ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి కుటుంబాలు పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. జగన్ సర్కార్‌కు మద్దతు తెలుపుతూ ప్రతి ఇంటి తలుపుపై, ప్రతి ఒక్కరి మొబైల్ ఫోన్‌కు సీఎం వైఎస్ జగన్ ఫొటోతో కూడిన స్టిక్కర్లను స్వచ్ఛందంగా అతికించుకుంటున్నారన్నారు. జగన్‌తోనే ఈ రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని, జగనన్నపై మాకు సంపూర్ణ నమ్మకం ఉందని ప్రజలు నినదిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు టైమ్స్ నౌ ప్రీ పోల్ సర్వే ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర, చంద్రబాబు బహిరంగ సభల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అధికారంలోకి వస్తే ప్రజలకేం చేస్తారో చెప్పకుండా కేవలం సీఎం వైఎస్ జగన్, స్థానిక ఎమ్మెల్యేలపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ టీడీపీ కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఈ వైఖరి వల్ల భవిష్యత్తులో ఆ పార్టీ పూర్తి కనుమరుగు కానుందన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్.రామలింగప్ప, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్వీఆర్ మోహన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, వార్డు సచివాలయాల పట్టణ, మండల కన్వీనర్లు జింకల రామాంజినేయులు, ఖలీల్, గోవిందనాయక్, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు భీమలింగప్ప, దేవేంద్రప్ప పాల్గొన్నారు.

రిఫ్రిజిరేటర్ వితరణ


రిఫ్రిజిరేటర్‌ను అందిస్తున్న ట్రస్టు సభ్యులు

తాడిపత్రి అర్బన్: ఫయాజ్‌బాషా ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శ్రీకృష్ణ వృద్ధాశ్రమానికి రిఫ్రిజిరేటర్‌ను వితరణగా అందజేశారు. వేసవి కాలం దృష్ట్యా వృద్ధుల అవసరాలను గుర్తించిన ట్రస్టు చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాషా రూ.18 వేలు విలువ చేసే రిఫ్రిజిరేటర్‌ను ట్రస్టులు సభ్యులు చవ్వా రాజశేఖర్ రెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి ద్వారా ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. వక్ఫ్‌బోర్డు చైర్మన్ షాషావలి, వైస్ చైర్మన్ మహబుబ్‌బాషా, నాయకులు గురుప్రసాద్ రెడ్డి, ఆలూరు ప్రసాద్, జునైద్‌బాషా, అగ్గిరప్ప, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయండి


అవార్డులు పొందిన ఉద్యోగులతో ఎంపీపీ బీవీ మాధవి, ఈవోఆర్డీ బారన్ సాహెబ్


గుడిపాడు సర్పంచ్‌కు ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న ఎంపీపీ బొంబాయి ఉమాదేవి


యల్లనూరు: ఎంపీపీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కూచివారిపల్లి కార్యదర్శి గంగాదేవి

గుంతకల్లు రూరల్: గ్రామ పంచాయతీల అభివృద్ధే లక్ష్యంగా ఉద్యోగులు కృషి చేయాలని ఎంపీపీ బీవీ మాధవి, ఈవోఆర్డీ బారన్ సాహెబ్ సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి, లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు.

బుక్కరాయసముద్రం: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంతో అన్ని పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏఓ శ్రీవాణి, ఈఓఆర్‌డీ దామోదరమ్మ, వైస్ ఎంపీపీ రామగోపాల్, ఎంఈఓ గురుప్రసాద్, ఏఓ శ్యాం సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకటనారాయణ అధ్యక్షతన సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రగతిని సాధించిన బూదేడు, కమలాపురం, ముకుందాపురం, కొప్పలకొండ, కోటంక, పెనకచెర్ల పంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఎంపీడీఓ విజయభాస్కర్, వైస్ ఎంపీపీ కుంచం రామ్మోహన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పామిడి: పట్టణ ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మండల స్థాయి ఉత్తమ పంచాయతీలకు గాను ఆయా గ్రామాల సర్పంచ్‌లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గుత్తిరూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు అధ్యక్షతన పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, వెలుగు ఏపీ ఎం మల్లికార్జున, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరి, కార్యదర్శులు ధనలక్ష్మి, సాదిక్, సిబ్బంది అబ్దుల్ పాల్గొన్నారు.

యాడికి: ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బొంబాయి ఉమాదేవి మాట్లాడుతూ పంచాయితీల అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం గుడిపాడు ఉత్తమ పంచాయతీగా ఎంపికకావడంతో సర్పంచ్ దండు సావిత్రికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. వైస్ ఎంపీపీ చిన్నప్ప, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పుట్లూరు: ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిది అంశాల్లో ప్రతిభ కనబరిచిన పంచాయతీలకు ఒక్కో అంశానికి మూడు అవార్డుల చొప్పున 27 అవార్డులను అందించినట్లు ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్ తెలిపారు. డీటీ తహసీల్దార్ మల్లేష్ ప్రసాద్, మండల ఇంజినీర్ యలమనాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రామలింగేశ్వరరెడ్డి, ఎంఈఓ శ్రీదేవి, డాక్టర్ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ గంగాదేవి, ఎంపీడీఓ కొండన్న ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన పెద్దమల్లేపల్లి, శింగవరం, మల్లాగుండ్ల, కూచివారిపల్లి, వెన్నపూసపల్లి, గొడ్డుమర్రి, దంతలపల్లి, వెంకటాంపల్లి, తిరుమలాపురం పంచాయతీ కార్యదర్శులకు అవార్డులను ప్రదానం చేశారు. ఎంపీటీసీ తిమోతి, యల్లనూరు సర్పంచి ఓబులమ్మ, ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు, ఏఓ రామచంద్రారెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ అంశాల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన పంచాయతీలకు ఎంపీడీఓ నిర్మలాకుమారి సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ యోగేశ్వరి, మండల స్పెషలాఫీసర్ ఉమాశంకరమ్మ, ఈఓఆర్డీ శివనారాయణరెడ్డి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేజీబీవీ, మోడల్ స్కూళ్లలో సీట్ల సంఖ్య పెంచాలి

గుంతకల్లు: కేజీబీవీ, మోడల్ పాఠశాలల్లో సీట్ల సంఖ్యను పెంచాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆర్‌డీఓ రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకట్‌నాయక్, నాయకులు వినోద్, షేక్షావలి ఆర్‌డీఓతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యం లేక విద్యకు దూరమవుతున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఆయా పాఠశాలల్లో రానున్న విద్యా సంవత్సరంలో సీట్ల సంఖ్యను పెంచి వారికి చదువుకోవడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఆస్తి పన్ను చెల్లింపుపై 5 శాతం రాయితీ

తాడిపత్రి టౌన్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి, నీటి, ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నును ఈనెల 30 లోపు చెల్లిస్తే 5 శాతం రాయితీ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ జాబ్బార్‌మియా ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

గార్లదిన్నె: కల్లూరులో సోమవారం పేకాట స్థావరంపై దాడులు చేసి నలుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సాగర్ పేర్కొన్నారు. రూ.12 వేలు నగదు స్వాధీనం చేసుకొని నిందితులపై కేసు నమోదు చేశామన్నారు.